

# నవభూమి

## తెలంగాణ

అనుబంధం

15 అక్టోబర్,2024 మంగళవారం పేజీలు:3

www.epaper.navabhoomi.in


### కానిస్టేబుల్ సాగర్ కుటుంబానికి

# న్యాయం చేయాలి

◆ ఎస్పీకి వినతి పత్రం ఇచ్చిన సేవాలాల్ సేన జిల్లా కమిటీ



**కొత్తగూడెం అక్టోబర్ 14 నవభూమి ప్రతినిధి:** కానిస్టేబుల్ సాగర్ కుటుంబానికి న్యాయం చేయాలని సేవాలాల్ సేన జిల్లా కమిటీ సోమవారం ఎస్పీ కి వినతి పత్రం ఇచ్చారు.భూక్యా సాగర్ నాయక్ మరణానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని, భూక్యా సాగర్ నాయక్ కుటుంబానికి 50 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలని, సాగర్ నాయక్ భార్యకు గ్రూప్-2 ఉద్యోగం ఇవ్వాలని, వారి పిల్లలకు ఫ్రీ ఎడ్యుకేషన్ ఇవ్వాలని, ఏదైతే భూక్య సాగర్ నాయక్ తన వాంగ్మూలంలో ప్రస్తావించిన పేర్లను పరిగణలోకి తీసుకొని వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు, పీడీ యాక్ట్ కేసు పెట్టి వారిని కఠినంగా శిక్షించాలని సేవలాల్ సేన జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, సేవలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు ధరావత్ ప్రేమ్చంద్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సేవలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్, సేవాలాల్ యువసేన రాష్ట్ర అధ్యక్షులు శీను నాయక్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు భూక్యా రవి రాథోడ్, రాష్ట కార్యదర్శి భూక్యా శీను నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు బోడ రమేష్ నాయక్, లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షులు బోడ బాలు నాయక్, ఇల్లందు మండల అధ్యక్షుడు వాంకుడు రమేష్ నాయక్, బూర్గంపాడు మండల అధ్యక్షులు సపవట్ సీతారాం నాయక్, బూర్గంపాడు ప్రధాన కార్యదర్శి సురేష్ నాయక్, రైతుసేన అధ్యక్షులు బద్రు నాయక్, విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేష్ నాయక్, పాల్వంచ మండల అధ్యక్షులు ధరంసోత్ పవన్ కళ్యాణ్ నాయక్, జూలూరుపాడు మండలాధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# నేడు జిల్లాకు మంత్రి పొంగులేటి



**కొత్తగూడెం అక్టోబర్ 14 నవభూమి ప్రతినిది,:** రాష్ట్ర రెవెన్యూ సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం జిల్లాలోని పినపాక నియోజకవర్గంలో పర్యటించానున్నారు. మంగళవారం మధ్యాహ్నం 2. 45 కు బూర్గంపహాడ్ మండలం తాళ్ల గోమ్మూరు లో అంగన్వాడీ, పంచాయతీ కార్యాలయాలు ప్రారంభిస్తారు. 3.45 కు మణుగూరు అంబేద్కర్ సెంటర్ లో బాలికల ఆశ్రమ పాఠశాలకు శంకుస్థాపన చేస్తారు. 4 గంటలకు పినపాక నియోజకవర్గానికి సంబంధించి జిల్లా అధికార్లతో సమీక్ష నిర్వహిస్తారు.

### జూలూరుపాడు అటవీరేంజిలో

# పులి సంచారం

■ శునకాన్ని లాక్కెళ్లి ఆరగించినట్లు నిర్ధారణ

■ పులి సంచరించిన పొలాల్లో అటవీ అధికారులు, సిబ్బంది పరిశీలన



**జూలూరుపాడు-నవభూమిబ్యూరో:** జూలూరుపాడు అటవీ రేంజి పరిధిలో పెద్దపులి సంచారం వాస్తవమేనని అటవీ శాఖ అధికారులు తేల్చారు.కొద్ది రోజులుగా స్థానికంగా పులి సంచరిస్తుందనే విషయంపై పలు గ్రామాల ప్రజలు చర్చించుకుంటున్న నేపథ్యంలో తొలుత అటవీ అధికారులు పులికాదంటూ కొట్టిపారేశారు. సోమవారం జూలూరుపాడు అటవీరేంజి పరిధిలోని మున్యాతండా పంట పొలాల్లో పాదముద్రలను ఎఫ్ఆర్వో ప్రసాదరావు, సిబ్బంది వెళ్లి పరిశీలించారు. 90 శాతం పులి అడుగులను పోలి ఉన్నాయని, పెద్దపులిగానే భావించి ఉన్నతాధికారులకు సమాచారం అందించినట్లు తెలిపారు. నాలుగు రోజుల క్రితం ఓ రైతు శునకాన్ని పొలం వద్ద కట్టేసి ఉంచగా దాన్ని గుట్టపైకి లాక్కెళ్లి తినేసిందని తెలిపారు. దీని ఆధారంగా జూలూరుపాడు-తల్లాడ అటవీ రేంజి ప్రాంతంలో అది సంచరిస్తున్నట్లు అంచనా వేస్తున్నట్లు చెప్పారు. రైతులు అప్రమత్తంగా ఉండాలని, రాత్రి వేళ పొలాల వైపు వెళ్లొద్దని గ్రామాల్లో చాటింపు వేస్తున్నట్లు పేర్కొన్నారు. రెండు రేంజిల సిబ్బంది పెట్రోలింగ్ నిర్వహిస్తూ దాని కదలికలపై పది రోజులపాటు నిఘా పెడుతున్నామని, ప్రజలెవరూ దానికి హాని తలపెట్టొద్దన్నారు. తనకు ప్రమాదమని భావించిన సందర్భంలో పులి దాడికి పాల్పడే అవకాశం ఉన్నందున జాగ్రత్తగా ఉండాలన్నారు.

# గిరిపుత్రికకు వైద్య సీటు

■ మెడికల్ సీటుకు ఫీజు కట్టలేని పేదరికం

■ గత ఏడాది సీటు వచ్చినా చేరని భార్గవి

■ దాతలు ఆదుకోవాలని తల్లితండ్రుల విజ్ఞప్తి



**సత్తుపల్లి-నవభూమిప్రతినిధి:** వైద్యురాలిగా ఎదిగి సమాజానికి తన వంతు సేవ చేయాలన్న ఆలోచనతో బైపీసీ కోర్సును ఎంచుకుంది.నిరుపేద కుటుంబానికి చెందిన ఆ యువతి నాలుగేళ్ల క్రితమే నీట్లో ప్రతిభ చూపినా ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా ముందుకెళ్లలేక పోయింది. ఎలాగైనా వైద్యవిద్య చదవాలనే తలంపుతో ఈ ఏడాది నీట్ పరీక్ష రాసి ఎంబీబీఎస్ సీటు సాధించింది. కానీ మళ్లీ పేదరికమే ఆ విద్యార్థిని పురోగతికి ప్రతిబంధకంగా మారింది.

సత్తుపల్లి పట్టణ పరిధిలోని గుడిపాడుకు చెందిన నాయకపోడు గిరిజన దంపతులు రాజిని ప్రసాద్, నాగమణి కుమార్తె శివభార్గవి. రెక్కాడితేగానీ డొక్కాడని కుటుంబంలో జన్మించిన శివభార్గవి ఐదో తరగతి వరకు స్థానిక ప్రాథమిక పాఠశాలలో చదువుకుంది. ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో ఉన్నత పాఠశాల విద్య చదివి, ఖమ్మంలోని అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల జూనియర్ గురుకుల కళాశాలలో 2020లోనే ఇంటర్ (బైపీసీ) పూర్తి చేసింది. అదే ఏడాది నీట్ పరీక్ష రాసి కేటగిరీ విభాగంలో ర్యాంక్ సాధించినా వైద్యవిద్య చదివేందుకు కావల్సిన కనీస పరిస్థితులు లేక విరమించుకుంది. కానీ ఎలాగైనా తన జీవిత లక్ష్యాన్ని నెరవేర్చుకోవాలని భావించి తల్లిదండ్రులను ఒప్పించి మళ్లీ నీట్ ప్రవేశ పరీక్ష రాసింది. కోచింగ్ సెంటర్లకు వెళ్లి కుస్తీపడితే తప్ప ప్రవేశం దొరకని కోర్సులో సీటు కోసం ఇంట్లోనే ఉంటూ యూట్యూబ్ తరగతుల సాయంతో సిద్ధమైంది.

ఈ ఏడాది నీట్లో స్టేట్ ర్యాంకు 7,146, ఎస్టీ కేటగిరీ ర్యాంకు 567 సాధించింది. రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో డాక్టర్ పట్నం మహేందర్రెడ్డి మెడికల్ కళాశాలలో శివభార్గవికి సీటు వచ్చింది. 'ఏ' కేటగిరీ విభాగంలో ఏడాదికి రూ.2.5 లక్షల చొప్పున వైద్యవిద్యకు దాదాపు రూ.12.5 లక్షలు అవసరమవుతాయి. రీయింబర్స్ రూపంలో చాలా స్వల్ప మొత్తంలోనే మినహాయింపు ఉంటుంది. ఈ నేపథ్యంలో చదువుకోవాలన్న బిడ్డ తపనను చూస్తున్న తల్లిదండ్రులు ఏం చేయాలో తోచని స్థితిలో కుమిలిపోతున్నారు. కళాశాల రుసుములు, మెటీరియల్స్, పుస్తకాల కొనుగోలుకు సాయం అందించి తమ కుమార్తె చదువుకు అండగా నిలవాలని దాతలను వేడుకుంటున్నారు.**దాతలు సంప్రదించాల్సిన నంబరు: 9394450050**

# ప్రాణం తీసిన సైకిల్ సవారీ

### కడుపు భాగంలో హ్యాండిల్ తగిలి బాలుడి మృతి

**మధిర-నవభూమి:** వేసవి సెలవులు కావటంతో స్నేహితుణ్ని ఎక్కించుకుని సరదాగా సైకిలు తొక్కుతున్న ఓ బాలుడు ప్రమాదవశాత్తు కిందపడి అస్వస్థతకు గురై మృత్యువాత పడ్డాడు.

మధిర పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ ఘటన వివరాలిలా ఉన్నాయి.. మహదేవపురం గ్రామానికి చెందిన కనపర్తి నారాయణ ఆటో డ్రైవర్. ఇతనికి కుమారుడు మనోజ్కుమార్(14), కుమార్తె సంతానం. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోనే మనోజ్ తొమ్మిదో తరగతి, అతని చెల్లి ఏడో తరగతి చదువుతున్నారు.వేసవి సెలవులు కావటంతో ఈనెల 11న మనోజ్ సైకిల్పై తన స్నేహితుడు విక్కీని వెనక కూర్చోబెట్టుకుని తొక్కుతున్నాడు. వేగంగా వెళ్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు పడిపోయాడు. ఈ సమయంలో కడుపు హ్యాండిల్ బలంగా గుద్దుకోవటంతో అంతర్గత గాయాలయ్యాయి. నొప్పి తీవ్రం కావటంతో 12న మధిరలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. స్కానింగ్ చేసిన వైద్యులు ఖమ్మం తీసుకెళ్లాలని సూచించారు. ఖమ్మంలోని మమత ఆసుపత్రిలో అదే రోజు బాలునికి శస్త్రచికిత్స చేశారు. పరిస్థితి విషమించి 13న సాయంత్రం బాలుడు చనిపోయాడు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై సంధ్య తెలిపారు.

## కామన్ పల్లిలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబురాలు



**జన్నారం, నవభూమి :**జన్నారం మండలంలోని కామనపల్లి గ్రామంలో సోమవారం సద్దుల బతుకమ్మ పండుగని ఘనంగా నిర్వహించారు. మహిళలు బతుకమ్మ వైభవాన్ని తెలిపే విధంగా పూలతో బతుకమ్మలను తీర్చిదిద్ది సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడే విధంగా ఆటపాటలతో నిర్వహించారు. ప్రతి వీధి వీధిలో నీ బతుకమ్మ ఒకే చోట చేర్చి బతుకమ్మ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి సహకారంతో బాధిత కుటుంబానికి ఎల్ఓసి

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేష్ గౌడ్

**నర్సాపూర్ నవభూమి :** కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఆవుల రాజిరెడ్డి సహకార%శీ%తో ఇటీవల నిమ్స్ హాస్పిటల్ లో ఆపరేషన్ కోసం ఇంచార్జ మంత్రి కొండ సురేఖ ద్వారా రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ ఓ సి ద్వారా చికిత్స పూర్తయి రంగంపేట గ్రామానికి చెందిన మల్లేశం ను కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్ పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన వెన్నుపూస నొప్పితో బాధపడుతున్న ఉష శంకరయ్యకు మంత్రి కోమటిరెడ్డి ద్వారా రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసిని అందజేశారు తదనంతరం రంగంపేట మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు ధర్మ గౌడ్ దశదినకర్మలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ బండి సుజాత రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు కొండ కృష్ణ, మెదక్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఆదినాగేశ్వరరావు,మాజీ వార్డ్ మెంబర్ యాదయ్య గౌడ్, మాజీ విద్యా కమిటీ చైర్మన్ కొమ్ముల రవీందర్ గౌడ్ పిఏసిఎస్ డైరెక్టర్ దుర్గేష్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ కిష్టయ్య, సంగాయిపేట మాజీ సర్పంచ్ బధ్యానాయక్, సంగాయిపేట గ్రామ శాఖ అధ్యక్షులు ఆగం గౌడ్ తదితరులు పాల్గొన్నారు





### చిన్నంబావి మండల కేంద్రంలో లక్కీడ్రా పేరుతో

# తిరుమల ఎంటర్ప్రైజెస్ మోసాలు

- 5 గురు పార్ట్నర్లు,16 మంది ఏజెంట్లు
- 2400 మంది సభ్యులు
- ప్రతినెల ఒక్కో సభ్యుడు వెయ్యి రూపాయలు
- 16 నెలలకు సుమారు 4 కోట్ల బిజినెస్
- ఏజెంట్ల ఫిర్యాదులతో పరారీలో పలువురు పార్టనరు
- కేసు నమోదు చేసిన చిన్నంబావి పోలీసులు









**వీపనగండ్ల అక్టోబర్ 15 నవభూమి** :లక్కీ డ్రా స్కీంతో ఆశపడి మోసపోయిన అమాయక ప్రజలు,లక్షల రూపాయలతో ఊడయించిన ఎంటర్ప్రైజెస్ నిర్వాహకుల సంఘటన వనపర్తి జిల్లా చిన్నంబావి మండలంలో జరిగింది. చిన్నంబావి మండల కేంద్రంలో తిరుమల ఎంటర్ప్రైజెస్ పేరుతో 2022 సంవత్సరంలో ఏర్పాటుచేసిన లక్కీ డ్రా స్కీమ్ సంబంధించిన ఎంటర్ప్రైజెస్ 5 గురు సభ్యులతో ఏర్పాటుచేసి ప్రతినెల 2000 మంది పైబడి సభ్యులతో కూడిన లక్కీ డ్రా లో నెల నెల 25 లక్షల పైబడి వసూళ్లతో లక్కీ డ్రా తీస్తూ... సుమారు పదిమందికి మాత్రమే స్కీం లో కనబరిచిన ప్రైజులను అందించేవారు. ఇలా 16 నెలలుగా లక్కీ డ్రా స్కీమును నడుపుతూ.. 16 మంది ఏజెంట్లు ఒక్కొక్కరు వందలాది మంది సభ్యులను ఎంటర్ప్రైజెస్లో సభ్యత్వాన్ని కొనసాగిస్తూ... లక్కీ డ్రా స్కిమ్ కొనసాగించేవారు. 2022 నుండి 2024 జనవరి నాటికి లక్కీ డ్రా స్కీమ్ కాలం అయిపోవడంతో మిగిలిపోయిన సభ్యులకు వారు కట్టిన 16 వేల రూపాయల విలువగల ప్రైజ్ అందజేస్తామంటూ కరపత్రాలు ముద్రించడం జరిగింది. అనుకున్నట్లుగానే స్కీం అయిపోవడంతో గత పది నెలలుగా విలువైన వస్తువులకు ఆశపడి స్కీం కట్టిన సభ్యులు మరియు 16 మంది ఏజెంట్లు మోసపోవడం తమవంతయింది. సరిగ్గా స్కీమ్ చివరి దశలో 16 నెలలుగా చెల్లించిన డబ్బులను ఒక్కొక్కరుగా పార్ట్నర్లు తమ సొంతానికి వాడుకుని జారిపోవడంతో చివరగా స్కిన్ ప్రారంభించిన సభ్యులలో ఒకరు మాత్రమే మిగిలిపోవడం జరిగింది. అతనిపై ఒత్తిడి పెరగడంతో ఆత్మహత్యాయత్నం చేయడం జరిగింది. ఇది గమనించిన కొందరు పెద్దలు అతన్ని పిలిపించి జరిగిన విషయాన్ని తెలుసుకున్నారు. ఇట్టి విషయంపై తనను స్కీం లో భాగస్వాములైన ఐదుగురు సభ్యులలో నలుగురు మోసం చేశారని, అందులో ఒకరు పరారీలో ఉన్నారని ఆయన వివరణ ఇచ్చారు. ఇది గమనించిన 16 మంది ఏజెంట్లలో 35 మందిని సభ్యులుగా చేర్చిన ఒక ఏజెంట్ 5.60 లక్షల రూపాయలు చెల్లించి మోసపోయానని స్థానిక చిన్నంబావి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు మేరకు లాటరీస్ యాక్ట్ ప్రకారం నాలుగు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. లాటరీలో మోసపోయిన 2000 మంది పైబడి సభ్యులకు, 16 మంది ఏజెంట్లకు శత గోపం పెట్టిన వారిపై చిన్నంబావి ఎస్సై పబ్బతి రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. పై లాటరీ స్కీం లో వివిధ పార్టీలకు చెందిన కీలక నాయకులు సైతం భాగస్వామ్యం ఉన్నట్లుగా తెలుస్తోంది. ప్రస్తుత అధికార పార్టీకి చెందిన ఒక గ్రామ మాజీ ప్రజా ప్రతినిధి సైతం సభ్యుడిగా ఉండి ప్రజలను మోసం చేయడం తో ఆ నోట ఈ నోట మండలంలో రాజకీయ నాయకుల జోక్యంపై పలువురు చర్చోప చర్చలు కొనసాగిస్తున్నారు. ఏది ఏమైనా? లక్కీ లాటరీ స్కీమ్ తో అక్రమ ఆస్తులు కూడపెట్టి ప్రజలను మోసం చేస్తున్న ఎంతటి వారినైనా ఉపేక్షించవద్దనీ మండల ప్రజలు వాపోతున్నారు.

# ఊరూవాడా.. దసరా వేడుక

**మంచిర్యాల-నవభూమి :** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాలేజ్రోడ్డులో నిర్వహించిన వేడుకల్లో కలెక్టర్ కుమార్ దీపక్ దంపతులు, డీపీపీ భాస్కర్, ఎమ్మెల్యే సతీమణి, డీసీసీ అధ్యక్షురాలు సురేఖ పాల్గొన్నారు. విశ్వనాథ ఆలయంలో అమ్మవారి రథానికి పూజ చేసి, ప్రారంభించారు. గోదావరి తీరాన గల గౌతమేశ్వర ఆలయ ప్రాంగణంలో జమ్మి చెట్టు వద్ద పూజలు చేశారు. కమిషనరేట్ కార్యాలయంలో సీపీ శ్రీనివాస్ అయుధ, వాహన పూజ కార్యక్రమాలు నిర్వహించారు. దుర్గామాతకు మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ భాస్కర్, అదనపు డీసీపీ అడ్మిన్ రాజు, గోదావరిఖని ఏసీపీ రమేశ్, టాస్క్ఫోర్స్ ఏసీపీ మల్లారెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, సీఐ, ఎస్ఐ, సిబ్బంది పాల్గొన్నారు. పట్టణ పోలీస్ స్టేషన్లో సీఐ బన్సీలాల్ ఆధ్వర్యంలో ఆయుధ, వాహన పూజ నిర్వహించారు. అలాగే హమాలీవాడ కట్టపోచమ్మ ఆలయం వద్ద హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శమీ వేడుకలు నిర్వహించారు. ఆర్ఎస్ఎస్ నగర్ కా ర్యవాహ పర్వతాల నర్సయ్య, బాపూజీ, కర్ణకంటి రవీందర్, ప్రతా ప్, రామగిరి శ్రీనివాస్, గుడి మల్లేశ్, సంఘర్ష్ శర్మ, సందేశ్ గుప్తా, ఉస్కమల్ల శంకర్, సంజీవ్, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు. పట్టణంలోని బాలగంగాధర్ తిలక్స్టేడియంలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రామ్లీలా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆయన సతీమణి రమతో కలిసి ప్రారంభించారు. బెల్లంపల్లి పట్టణంతో పాటు తాండూర్, బెల్లంపల్లి, కాసిపేట, నెన్నెల, కన్నెపల్లి, భీమిని, రెబ్బెన మండలాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. అంతకుముందు కోదండ రామాలయం వద్ద దుర్గామాత శోభాయాత్రను లాంఛనంగా ప్రారంభించారు. బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, వన్టౌన్ ఎస్హెచ్వో దేవయ్య, తాండూర్ సీఐ కుమారస్వామి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సింగరేణి పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన రాంలీలా కార్యక్రమంలో సప్త వ్యసనాల రాక్షస విగ్రహ దహన కార్యక్రమాన్ని మందమర్రి ఏరియా జీఎం దేవేందర్, అధికారులు, యూనియన్ నాయకులతో కలసి



ఎమ్మెల్యే వివేక్ ప్రారంభించారు. అంతకుముందు వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలోని దుర్గామాత మండపంలో ప్రత్యేక పూజలు చేశా రు. మందమర్రి సీఐ శశీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ రాజశేఖర్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. సింగరేణి అధికారులు, ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, నాయకులు సలేంద్ర సత్యనారాయణ, మల్లేశ్, సుదర్శన్, సమ్మయ్య, దేవి భూమయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. గుడిపేటలోని ప్రత్యేక తెలంగాణ పోలీస్ బెటాలియన్లో కమాండెంట్ వెంకట్రాములు దంపతులు దుర్గాదేవి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయుధ, వాహన పూజలు చేశారు. సాయంత్రం దసరా సంబురాలు జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలుచేశారు. బెటాలియన్ ముంద ఏర్పాటు చేసిన రావణుడి బొమ్మను కమాండెంట్ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో హాజీపూర్ ఎస్ఐ గోపతి సురేశ్, బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు. జన్నారం మండలంలోని 29 జీపీల్లో ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో పొనకల్ మాజీ సర్పంచ్, జక్కు భూమేశ్, జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, బాలసాని శ్రీనివాస్గౌడ్, ప్రజలు పాల్గొన్నారు. శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే-8 కాలనీలోని యువ శక్తి మండపం వద్ద కౌన్సిలర్ పూదరి కుమార్ దంపతులు పూజలు శమీ పూజలు చేశారు.

# శ్రీరామగిరి గ్రామం నుంచి చొక్కనపల్లి గ్రామం వరకు రహదారి నిర్మాణం చేయాలి

### చొక్కనపల్లి సిపియం శాఖ మహాసభలో వివిధ సమస్యలపై తీర్మానం







**వి ఆర్ పురం నవభూమి న్యూస్ :-**శ్రీ రామగిరి గ్రామం నుంచి చొక్కానపల్లి గ్రామం వరకు తక్షణమే రోడ్డు నిర్మాణం చేపట్టాలని, ప్రతి సంవత్సరం వరదలు వచ్చి రోడ్డు మొత్తం కొట్టుకుపోయి, రాళ్లు తేలి నడవడానికి కూడా వీలు లేకుండా ఉందని, ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే రోడ్డును మరమ్మత్తులు చేయాలని సిపిఎం నాయకులు పూనెం.సత్యనారాయణ, సోయం.చిన్నబాబు లు కోరారు.చొక్కనపల్లి గ్రామంలో ఉత్సాహభరితంగా సి.పి.యం శాఖ మహాసభ జరిగిందని,ముందుగా పార్టీ జెండా ను పార్టీ సీనియర్ కామ్రేడ్ తోడం.గాలిదేవుడు ఎగురవేశారు.అనంతరం గ్రామంలో జనరల్ బాడి సమావేశం జరిపి మహాసభ ప్రారంభించడం జరిగింది. ఈ మహాసభలో పాల్గొన్న పార్టీ జిల్లా నాయకులు పూనెం.సత్యనారాయణ,మండల కార్యదర్శి సోయం.చినబాబు లు మాట్లాడుతూ అమరవీరుల స్ఫూర్తితో పోలవరం నిర్వాసితుల సమస్యలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు.నిర్వాసితుల సమస్యలు పరిష్కారం చేయడంలో ప్రభుత్వాలు విఫలం అయ్యారని,భవిష్యత్ లో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.మహాసభలో ఆర్ %ఒ% ఆర్ ప్యాకేజీ కొరకు,పునరావాస కాలనీ లో అన్నీ సౌకర్యాలు కల్పించాలని,18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు ఆర్ %ఒ% ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని,భూ నష్టపరిహారం ఇవ్వాలని,పెండింగ్ తునికాకు బోనస్ ఇవ్వాలని పలు తీర్మాణలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ మహాసభలో మండల నాయకులు పులి.సంతోష్ కుమార్, పంకు.సత్తిబాబు,పోడియం.శ్రీరామ్మూర్తి,తొడం.రాజుసోడి,మల్లయ్య,కమ్మచిచు ్.సత్తిబాబు,నాళ్ళారపు.ప్రకాష్ రావు,సుబ్బారావు, గొంధి. దారయ్య, గుండిపూడి.లక్ష్మణ్ రావు, సున్నం సీతమ్మ, తోడం.చిన్న బూబమ్మ, పెట్ట ఏసుబాబు, సోడి.శ్రీను , అనీల్, వెంకటేష్ , నాగేశ్వరరావు, అమరావతి వెంకమ్మ , తోడం.రవి , సున్నం బాలు, తదితరులు పాల్గొన్నారు.

## తొమ్మిది చీరలు.. రూ.21 లక్షలు

**కొండమల్లేపల్లి–నవభూమి:** దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా స్థానిక సాగర్ రోడ్డులో త్రీస్టార్ పేపర్ ప్లేట్స్ కంపెనీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గా మాత విగ్రహాన్ని ఆదివారం అత్యంత వైభవంగా శోభాయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా దుర్గా మాతకు తొమ్మిది రోజులు అలంకరించిన తొమ్మిది చీరలు, లడ్డూ ప్రసాదానికి వేలం పాట నిర్వహించగా రూ.21 లక్షలు ఆదాయం సమకూరినట్లు నిర్వాహకులు తెలిపారు. చిన్నారులు, యువతులు, మహిళలు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. పూజారులు భాస్కరశర్మ, అశోక్, కమిటీ సభ్యులు శేఖర్, బాబు, ఆంజనేయులు, ఇద్ది రాములు, ఈదయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవలో దూసుకెళ్తున్న గ్రామ యువకులు

### ◆ మనపల్లె - మనకుటుంబం నినాదంతో ముందుకు సాగుతున్న ఎఱ్ఱగుంటపల్లె గ్రామ యువకులు

**కాటారం,అక్టోబర్ 14 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని ఏర్రగుంటపల్లె గ్రామంలోని యువకులు మన పల్లె - మన కుటుంబం అనే నినాదం తో ప్రజా సేవలో దూసుకెళు ్న్నారు.రహదారులు శుభ్రం చేయడం,రహదారి పై ఉన్న గుంతలను కంకర, సిమెంట్ తో పూడ్చడం,ఇంటి పరిసరాల్లో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడం,ఇంటి పరిసరాల లో చెత్తా చెదారం లేకుండా పరిశుభ్రంగా చేయడం లాంటివి స్వచ్చందంగా,బోర్ చెడిపోతే బాగు చేయించడం ఇలా గ్రామ యువకులు స్వచ్చందంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఎర్రగుంటపల్లె లో వృద్దులు, పిల్లలు చెట్ల కింద కూర్చోడానికి ఒక మంచి ఆలోచనతో ముందుకు వెళ్తున్నారు.గ్రామంలో ఎవరైనా మరణించినచో వారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల సహాయంతో చెట్ల క్రింద,ఎర్రమ్మ దేవాలయం ముందు,మూడు రహదారులు కలిసిన ప్రదేశాలలో బెంచీలు ఏర్పాటు చేసారు. గ్రామ యువకులు స్వచ్చందంగా చేస్తున్న సేవా కార్యక్రమాలకు గ్రామంలోని వృద్ధులు,గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఇంత మంచి సేవా భావంతో ముందుకు సాగుతున్న యువకులను పలువురు అభినందించారు.





# కొంపల్లి మున్సిపాలిటీలో ఓ వైపు అక్రమ నిర్మాణాలు

- ◆ మరో వైపు కమర్షియల్ షెడ్డులు
- ◆ పట్టించుకోని కమీషనర్ - ఇతర శాఖల అధికారులు,
- ◆ అన్ని తానై నడిపిస్తున్న కమీ నర్
- ◆ పత్తా లేని టౌన్ ప్లానింగ్ అధికారీ-
- ◆ నిర్మాణాదారుల నుంచి లక్షల్లో చైన్ మెన్లు- సిబ్బంది,
- ◆ పట్టించుకోని చైర్మన్, ప్రజాప్రతినిధుల
- ◆ ప్రభుత్వ ఆదాయానికి గండి
- ◆ కొంపల్లి మున్సిపల్ కదా కమీషన్





**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 13:** ప్రజాప్రతినిధుల పర్యవేక్షణ లోపం-ఆధికారుల నిర్లక్ష్యం మూలంగా కొంపల్లి మున్సిపాలిటీ లో అధికారులు ఆడిందే ఆంటీ,పాడిందే పాటగా తయారైంది. ఇదే మని అని నాథుడే లేడు. పై అధికారుల మున్సిపాలిటీ లో ఎపుడు,ఏమి జరుగుతుందో ఏ అధికారీ పనిచేస్తున్నాడా లేదా అనుకుంటున్నారు. కొంపల్లి మునిసిపల్ పరిధిలో సాయికృపకాలనీ, కొంపల్లి , దూల పల్లి, వికర్ సేక్షన్ కాలనీ, శ్రీనివాస్ నగర్, ఉమ మహేశ్వర్ కాలనీ, ఎన్ఎల్ కాలనీ, అపర్ణ,జయభేరి, తదితరకాలనీలో అక్రమనిర్మాణాలు జింటు అనుమతులు బహుళ్లుల భవనాలు, మరో వైపు కమర్షల్ షెడ్డులు. అనుమతులు లేని షెడ్డు నిర్మాణదారుల నుంచి లక్షల్లో వసూలు, అనుమతి పై లక్షల్లో టౌన్ ప్లానింగ్ సిబ్బంది వసూళ్లు చేస్తు, సోమ్ము చేసుకుంటున్నారనీ సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. వారంలో రెండు రోజులు టౌన్ ప్లానింగ్ ఆధికారి రా డం , ఫైళ్లమీద సంతకాలు, పెట్టిపోవడం, తప్ప, కమీషనర్ కదాంత





నడిపిస్థారనీ ప్రతిపక్ష ప్రజాప్ర తినిధుల, ప్రజలు అంటున్నారు. టౌన్ ప్లానింగ్ పోవాల్సినా ఆదాయం మాత్రం అంతంతే, ఇంకా ఇంజనీరింగ్ అధికారులు ఎపుడు వస్తారో పోతారో తెలియద్ కార్యాలయం వివిధ పనుల మీద వచ్చే ప్రజలకు సరైనా సమాధానం ఇవ్వరనీ ప్రజలు మండిపడుతున్నారు. పాలక్ వర్గం సమయం దగ్గర పడుతుండటంతో ఆడిందే ఆటగా తయారైందని అనుకుంటున్నారు. పై అధికారులు మున్సిపల్ పై దృష్టి సారించాలని మున్సిపల్ పరిధిలోని ఆయా ప్రాంతాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

